# 51వ సీజేఐగా సంజీవ్ ఖన్నా

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
వచ్చే ఏడాది మే 13 వరకు సీజేఐగా పదవీకాలం

> 7




మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ Guide to Excellence
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 12.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 157 || వెల (Price) రూ.6.50 | ఏకాదశి

మంగళవారం, సూర్యోదయం: 6-20, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి సాయంత్రం 4-04 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 7-53 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర తెల్లవారుజామున 5-40 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-36 నుంచి సాయంత్రం 6-03 వరకు. రాహుకాలం: పగలు 2-49 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-36 నుంచి ఉదయం 9-21 వరకు. అమృతకాలం: రాత్రి 1-18 నుంచి రాత్రి 1-45 వరకు. దేవోత్థాన ఏకాదశి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- కలెక్టర్‌ను చుట్టుముట్టి..
- పోలీస్‌పై రైతుల ఆగ్రహం
- కడా ప్రత్యేకాధికారిపై మూకుమ్మడి దాడి



వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లను చుట్టుముట్టి వెనక్కి పంపుతున్న లగచర్ల రైతులు



ఆగ్రహంతో పోలీసులపై దాడి చేస్తున్న గ్రామస్థులు



ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి వచ్చిన కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై రాళ్లు, కర్రలతో దాడి చేస్తున్న మహిళలు, యువకులు

## మా భూములు మాకేనని..

**లగచర్ల రణరంగం**

# మర్లవడ్డ కొడంగల్

## సీఎం ఇలాకాలో తిరగబడ్డ ఫార్మా రైతు

*రైతు రగిలిపోయాడు. పల్లె రణరంగమైంది. ఫార్మా కంపెనీల కోసం భూములు ఇవ్వబోమంటున్నా.. ఒత్తిడి చేస్తున్న కాంగ్రెస్ సర్కారుపై అన్నదాతలు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రభుత్వం కనబడలేదు. కానీ కండ్లముందు అధికారులు కనిపించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటూ పల్లె ముందుకు మళ్లీ వచ్చిన సిబ్బంది కనిపించారు. అంతే! నాలుగు నెలలుగా సాగుతున్న నిరసనంతా ఆగ్రహంగా మారి, ఒక్కసారిగా కట్టలు తెంచుకున్నది. కొడంగల్ పల్లెల్లో లోలోపల సలసలా మరుగుతున్న అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలైంది!*

*తమ ముందుకు వచ్చిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు తొలుత నిరసన తెలిపారు లగచర్ల రైతులు. భూములివ్వబోమని, తమను ఇబ్బంది పెట్టొద్దని నినాదాలు చేస్తూ చుట్టుముట్టారు. ఆయనను బలవంతంగా తిప్పిపంపేశారు. భూ సేకరణకు వరుస సమావేశాలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మీద విరుచుకుపడ్డారు. తమ భూముల కోసం పదేపదే ఒత్తిడి చేస్తున్న కడా ప్రత్యేకాధికారిని చూడగానే వారిలో ఆగ్రహం పెల్లుబికింది. మూకుమ్మడిగా ఆయన మీద దాడికి దిగారు. మహిళలు, యువకులు రాళ్లు, కర్రలతో వెంటపడ్డారు. పొలాల వెంట పరిగెత్తించారు. పట్టుకుని చితకబాదారు. అధికారుల వాహనాలను ధ్వంసం చేశారు.*

*ఇది ఫార్మాపై ఫార్మర్ రణం. లగచర్ల ఊరొక్కటే కాదు.. రోటిబండ తండా, పులిచర్లతండా, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట.. ఒక్కో గ్రామం రగులుతున్న ఓ అగ్నిపర్వతం! ఆగ్రహపర్వతం! ఫార్మాసిటీకోసం గతంలో కేసీఆర్ ప్రభుత్వం సేకరించిన భూమి 12 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్నప్పటికీ.. వాటిని కాదని పల్లెల్లో ఫార్మాక్లస్టర్ల పేరిట భూములు గుంజుకోవాలని చూస్తున్న రేవంత్ సర్కార్‌కు రైతుల అల్టిమేటం ఇది. హైడ్రా.. మూసీ.. ఇప్పుడు ఫార్మా.. ఏడాది పాలన పూర్తికాకముందే ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు ఇదో సంకేతం! ఇదో ప్రమాద హెచ్చరిక!*

- రేవంత్ సర్కారుపై భగ్గుమన్న రైతులు.. ఫార్మాకు భూములివ్వబోమని తీవ్ర హెచ్చరికలు
- వద్దని తెగేసి చెప్పినా పదే పదే ప్రజాభిప్రాయ సేకరణ జరుపడంపై అన్నదాతల ప్రతిఘటన
- వికారాబాద్ కలెక్టర్‌కు తీవ్ర నిరసన.. ఉద్రిక్తతల మధ్య బలవంతంగా తిప్పిపంపిన రైతులు
- రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడిపై కట్టలు తెగిన ఆగ్రహం.. అదనపు కలెక్టర్ సహా అధికారులపై దాడి
- కడా ప్రత్యేకాధికారి, డీఎస్పీని తరిమికొట్టిన రైతులు.. అధికారుల వాహనాలు ధ్వంసం
- పొలాల వెంట పరుగుతీసిన ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి.. పట్టుకుని చితకబాదిన మహిళలు
- అడ్డువచ్చిన పోలీసులపైనా దాడి.. తమ భూముల కోసం ఎవరొచ్చినా ఇంతేనని వార్నింగ్
- రణరంగంగా మారిన లగచర్ల.. 144 సెక్షన్ విధింపు.. భారీగా పోలీస్ బలగాల మోహరింపు
- తమ ప్రాణాలు పోయినా ఫార్మా కంపెనీని మాత్రం రానివ్వబోమంటూ గ్రామస్థుల ప్రతిన

మహబూబ్‌నగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ కొడంగల్ : కాంగ్రెస్ సర్కార్ మొండిపట్టుతో సహనం నశించిన కర్షకులు కన్నెర్రజేశారు. తమ భూములు గుంజుకునే ప్రయత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తిరగబడ్డారు. ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు. కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని వెంబడించి కొట్టడంతో ఆయన పొలాల వెంట పరుగులు తీసి సొమ్మసిల్లిపోయారు. ప్రభుత్వ వాహనాలను రాళ్లతో ధ్వంసం చేసిన రైతులు, గిరిజనులు దాదాపు అరగంట పాటు అధికారులను పరుగులు తీయించారు. ఫార్మా కంపెనీల కోసం భూముల సేకరణపై వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వం సోమవారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రణరంగంగా మారింది. ప్రధానంగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నా రైతులు కోపోద్రిక్తులై అధికారులను తరిమికొట్టడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. 'అభివృద్ధి వద్దు.. ఏమీ వద్దు! మా మానాన మమ్మల్ని వదిలేయండి! ఫార్మా కంపెనీలకు భూమిలిచ్చే ప్రసక్తే లేదు.. భూముల కోసం ఎంతకైనా తెగిస్తాం' అంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని రైతులు కొన్ని నెలలుగా తెగేసి చెబుతున్నా సర్కారు > 2వ పేజీలో

### రేవంత్ మూర్ఖత్వం వల్లే అలజడి

- సీఎం దురాశ, అవగాహనా రాహిత్యంతోనే ఈ దుస్థితి
- ప్రజలు తిరగబడుతున్న పాలన ఇది: కేటీఆర్
- పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రంలో పాలన
- రేవంత్ మీది కోపాన్ని ప్రజలు అధికారులపై చూపిస్తున్నరు: హరీశ్‌రావు
- అనాలోచిత నిర్ణయాల వల్లే దాడులు: సబిత > 2

- 5 గ్రామాల్లో లీడర్లు గాయబ్!
- లేదు లేదంటూనే.. క్లస్టర్ల పాట!
- నాడు ఉసిగొల్పి.. నేడు ఉచ్చులోకి!
- కొడంగల్‌లో రోజుకో దంగల్!
- చతికిలబడిన ఇంటెలిజెన్స్
- వికారాబాద్ ఎస్పీపై వేటు?

..........లోపలి పేజీల్లో



ఫార్మా కంపెనీ కోసం భూములు ఇవ్వబోమంటూ నినాదాలు చేస్తున్న లగచర్ల రైతులు



సోమవారం నాటి ఉద్రిక్తతల తర్వాత గ్రామంలో భారీగా మోహరించిన పోలీసు బలగాలు

### ఆటో డ్రైవర్ల ఉద్యమబాట

- రేపటి నుంచి 12 రోజులపాటు నిరసనలకు కార్యాచరణ > 11
- 21న హైదరాబాద్‌లో మహాధర్నా

### మణిపూర్‌లో మళ్లీ హింస

- భద్రతా బలగాల కాల్పుల్లో 11 మంది హతం > 7

## అమృత్ అక్రమాల నిగ్గుతేల్చండి



### కేంద్రమంత్రికి కేటీఆర్ ఫిర్యాదు

- రేవంత్ కుటుంబానికి ప్రజాధనం ధారాదత్తం
- బావమరిది కంపెనీకి 1,137 కోట్ల టెండర్
- దర్యాప్తు జరిపించాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి
- అక్రమాలపై సమగ్ర వివరాలతో లేఖ అందజేత
- 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్'గా పరిగణించాలని వినతి

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): అమృత్ పథకం టెండర్ల అక్రమాలపై కేంద్ర పట్టణాభివృద్ధిశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ఎంపీలు, మాజీ ఎంపీలతో కలిసి సోమవారం ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. అమృత్ పథకం టెండర్లలో తన బావమరిది సృజన్ రెడ్డికి లబ్ధి చేకూరేలా సీఎం రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్రమాలకు సంబంధించి సమగ్ర వివరాలున్న లేఖను మంత్రికి అందజేశారు. కేటీఆర్ వెంట రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, మాజీ ఎంపీలు బాల్క సుమన్, మాలోత్ కవిత, బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఉన్నారు.

**రూ.1,137 కోట్ల పనులు ధారాదత్తం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ పథకానికి సంబంధించిన టెండర్ల కేటాయింపులో సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్స్‌కు రూ. 1,137 కోట్ల పనులను అక్రమంగా కట్టబెట్టారని కేంద్రమంత్రికి ఇచ్చిన లేఖలో కేటీఆర్ ఆరోపించారు. టెండర్ల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించలేదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరారు. శోధ కంపెనీకి రూ. వేల కోట్లు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని తెలిపారు. అమృత్ 2.0 టెండర్లలో సృజన్‌రెడ్డి కంపెనీకి కేటాయించిన రూ.1,137 కోట్లతో పాటు అమృత్ 2.0కు కేటాయించిన రూ.8,888.51 కోట్ల టెండర్లపై దర్యాప్తు చేపట్టాలని ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అమృత్ పథకానికి సంబంధించిన టెండర్లను ముఖ్యమంత్రి > 5వ పేజీలో

## రుణమాఫీ చేసేదాకా అప్పు కట్టపో!

- బ్యాంకు అధికారులకు తేల్చిచెప్పిన రైతు
- ఏపీజీవీబీ అధికారులకు చేదు అనుభవం
- సింగారంలో వెనుదిరిగిన అధికారులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 11 : రుణమాఫీ చేసే వరకు అప్పు కట్టనని ఓ రైతు తెగేసిచెప్పాడు. అతనితో పాటు మరికొందరు కూడా తమ సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించడంతో చేసేదేమీ లేక బ్యాంకు అధికారులు వెనుదిరిగారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో సోమవారం చోటుచేసుకున్నది. వడ్డీ కట్టి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని, మహిళా సంఘాల సభ్యులు అప్పులు సక్రమంగా చెల్లించాలంటూ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో ఏపీజీవీబీ నాగర్‌కర్నూల్ రీజినల్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు జైపాల్‌నాయక్ మాట్లాడుతూ.. తనకు రూ.2 లక్షలకుపైగా పంట రుణం > 10వ పేజీలో

## ట్రాన్స్‌కో సీఎండీగా కృష్ణ భాస్కర్

- 11 నెలల్లో నాలుగు అధికారుల మార్పు
- ఇంటర్‌బోర్డు డైరెక్టర్‌గా కృష్ణ ఆదిత్య
- **రాష్ట్రంలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ**



కృష్ణభాస్కర్

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను మరోసారి బదిలీ చేసింది. మొత్తంగా 13 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఏడాది వ్యవధిలోనే ఒక్కో అధికారి రెండేసి సార్లు బదిలీకావడం గమనార్హం. తాజా బదిలీల్లో ఇటీవల ఏపీ నుంచి తెలంగాణకు వచ్చిన పలువురు ఐఏఎస్‌లకు సైతం ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. మరోవైపు తాజాగా బదిలీ అయిన ఐఏఎస్ అధికారులు మళ్లీ బదిలీ అయ్యే అవకాశాలున్నాయని > 10వ పేజీలో

### ఎక్సైజ్ కమిషనర్‌పై బదిలీ వేటు

- అమ్మకాల లక్ష్యం చేరుకోనందుకేనా?
- టార్గెట్ల వేటలో అధికారులే సమిధలు
- 19 జిల్లాల్లో తగ్గిన మద్యం విక్రయాలు
- ఆదాయం కోసం ప్రభుత్వ పెద్దల ఒత్తిడి

కొత్త ఎక్సైజ్ కమిషనర్‌గా హరికిరణ్ > 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 76 | 110 | 191 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 132 | 218 |

Conditions Apply
Issued in the interest of consumers


## ఇంటింటి సర్వేలో ఏదీ గోప్యత?



- సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న సర్వే ఫారాలు
- ఐచ్ఛికం అంటూనే వ్యక్తిగత, ఆస్తిపాస్తుల సమాచార సేకరణ
- ఇది రాజ్యాంగ విరుద్ధమని గతంలోనే తేల్చిన సుప్రీంకోర్టు
- పుట్టస్వామి కేసులో ప్రైవసీ ప్రాథమికహక్కుగా గుర్తిస్తూ తీర్పు
- అందుకు విరుద్ధంగా రేవంత్ సర్కారు సర్వే నిర్వహణ > 10

## నేడు ఢిల్లీకి సీఎం

- అటునుంచే రేపు ముంబైకి పయనం
- 11 నెలల్లో హస్తినకు 25వ సారి > 11